www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 30 నవంబర్ 2023
5
అన్నమయ్య

పారిశుధ్య నిర్వహణలో ప్రభుత్వం విఫలం : 'చమర్తి'

మార్నింగ్‌వాక్‌లో జగన్మోహన్‌రాజు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్ : పారిశుధ్య పనుల నిర్వహణలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్‌రాజు ఆరోపించారు. బుధవారం పట్టణంలోని 19, 20 వ వార్డులలో మార్నింగ్‌వాక్‌లో పాల్గొని రోజువారి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పనులు లేక పూట గడవడం కూడా కష్టమైందని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిత్యావసర ధరలు, ఆకాశాన్ని అంటుతున్నాయని, పనులు కూడా దొరకట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 19వ వార్డులో అంగన్వాడీ భవనానికి దగ్గరగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఎత్తు పెంచాలని కోరారు. గ్రంథాలయం ఎదురుగా వర్షం పడినప్పుడు డ్రైనేజీ కాలువలు పొంగిపొర్లుతున్నాయని, వాటికి కూడా శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తప్పుల్లేని ఓటర్ల జాబితా రూపొందించాలి : కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలో వంద శాతం తప్పులులేని ఓటర్ల జాబితా రూపొందించడమే లక్ష్యం కావాలని కలెక్టర్ గిరీష ఇఆర్‌ఒలు, ఎఇఆర్‌ఒలకు సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఓటర్ జాబితా సవరణపై ఇఆర్‌ఒలు, ఎఇఆర్‌ఒలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఫామ్స్ పెండింగ్ అనుకున్నంత స్పీడ్‌గా జరగలేదన్నారు. 7 డేస్ పెండెన్సీ ఫామ్స్ 8వ రోజుకు పోకుండా క్లియర్ చేయాలని పేర్కొన్నారు. 7 డేస్‌కి సంబంధించి జిల్లాలో 3092 ఫామ్స్ పెండింగ్లో ఉన్నాయని వీటన్నింటిని వెంటనే క్లియర్ చేయాలన్నారు. 30, 45 రోజులకు పైగా ఉన్న దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చివాటిని వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రతి దరఖాస్తు జాగ్రత్తగా పరిష్కరించాలని, ఫామ్ తో పాటు విచారణ నివేదిక, నిర్ణయానికి సంబంధించిన డాక్యుమెంట్ ప్రూఫ్ తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అతి ముఖ్యమైనదని18 సంవత్సరాలు పైబడిన వారందరికీ ఓటు హక్కు కల్పించాలన్నారు. ఇందుకోసం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్‌తో సమావేశం నిర్వహించి 18 సంవత్సరాలు నిండి వారు ఇంకా ఓటర్ గా నమోదు కాకపోతే అలాంటి వారికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఓటర్‌గా ఎన్రోల్ చేయించాలన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల వారీగా అర్హులైన ఓటర్లు వందశాతం నమోదు కావాలని ఇందుకు ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ఎక్కువైన ఒకే డోర్ నెంబర్లో 10 కంటే ఎక్కువ ఓట్లు ఉంటే వాటిని ఒకటికి రెండుసార్లు వెరిఫై చేసి జంక్ ఓటర్లను పక్కగా పరిశీలించాలన్నారు. ఎన్నికల నిర్వహణ అధికారులు వారికి అప్పగించిన బాధ్యతలను విధులను సక్రమంగా నిర్వర్తిస్తే రాబోవు ఎన్నికలను సమర్థవంతంగా ప్రశాంతంగా నిర్వహించుకోవచ్చునని అధికారులందరూ ఈ ఎన్నికలను సీరియస్‌గా తీసుకొని విధులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ సత్యనారాయణ, కెఆర్‌ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీలేఖ, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ పాల్గొన్నారు.

పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట : గిరీష

ప్రజాశక్తి-రాయచోటి

పారిశ్రామిక రంగ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కలెక్టర్ గిరీష అన్నారు. బుధవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండలం తాటిగుంటపల్లి గ్రామంలో రూ.15.92 కోట్ల అంచనాతో 89.72 ఎకరాలలో అభివృద్ధి చేయనున్న నూతన పారిశ్రామికవాడకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. కలెక్టరేట్లోని స్పందన హాలులో ఏర్పాటు చేసిన ఈ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ గిరీష, డిఆర్‌ఒ సత్య నారాయణ, జిల్లా పరిశ్రమల శాఖ ఇన్‌ఛార్జి జనరల్ మేనేజర్ ఎ.జయలక్ష్మి, ఎపిఐఐసి మేనేజర్ ఎం.ఉదయ్ కుమార్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వర్చువల్ సమావేశం అనంతరం వాల్మీకిపురం మండలం తాటిగుంటపల్లి గ్రామంలో ఏర్పాటు చేయనున్న నూతన పారిశ్రామికవాడ శిలాఫలకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రోత్సాహంతో పారిశ్రామిక రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల కార్పొరేషన్ ద్వారా సూక్ష్మ, చిన్న సంస్థల క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో వాల్మీకిపురం మండలం తాటిగుంటపల్లిలో నూతనంగా ఏర్పాటు చేయనున్న నూతన పారిశ్రామిక వాడలో వివిధ రకాల కంపెనీలు స్థాపనకు 89 ప్లాట్స్ అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ పారిశ్రామిక వాడలో రూ.15.92 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పన చేస్తామని పేర్కొన్నారు. అంతర్గత రోడ్లు, స్లాబ్ కల్వర్టులు, స్టార్మ్ నీటి పారుదల, విద్యుత్ సౌకర్యం, ఇతర వసతులు కల్పిస్తామని తెలిపారు. పరిశ్రమలను ప్రోత్సహించడంలో భాగంగా జిల్లాలో ఇప్పటికే బి.కొత్తకోటలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్, పీలేరు మండలం గూడరేవులపల్లిలో సెకండరీ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్లను స్థాపించామన్నారు. పరిశ్రమల స్థాపనతోనే జిల్లా అభివృద్ధి చెందుతుందని జిల్లాలో నూతన పరిశ్రమలను స్థాపించేందుకు అధికారులు పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో తరచూగా పరిశ్రమల ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీతో జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించి నూతన పరిశ్రమలను స్థాపించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొత్తగా పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు వచ్చిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తల దరఖాస్తులను మార్గదర్శకాలను అనుసరించి గడువులోగా ఆయా శాఖల ద్వారా అనుమతులు మంజూరు చేస్తామన్నారు. ఇందుకు వివిధ బ్యాంకుల ద్వారా అర్హత మేరకు రుణ మంజూరు కూడా చేస్తామన్నారు. ముఖ్యంగా వైయస్సార్ జగనన్న బడుగు వికాసం కింద ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన యూనిట్లను త్వరితగతిన స్థాపించేందుకు బ్యాంకు రుణాలు అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టవంతం చేసి జిల్లా ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామికవాడ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ గిరీష

టిడిపితోనే ముస్లిం, మైనార్టీల భవిష్యత్తు

- మాజీ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్

ప్రజాశక్తి-కడప అర్బన్

ముస్లిం, మైనార్టీల సంక్షేమం తెలుగుదేశం పార్టీ అధికారంలోనే సాధ్యపడుతుందని మాజీ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని ఓ కళ్యాణ మండపంలో టిడిపి మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా ముస్లిం నాయకుల అవగాహన సదస్సు జనసేనతో కలిసి నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముస్లింల ఓటుతో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ముస్లిం, మైనార్టీలకు ఏమి చేసిందని సూటిగా ప్రశ్నించారు. ఇంజినీరింగ్ కాలేజీలు, హజ్ హౌస్, షాదీ ఖానాలు నిర్మించిన ఘనత టిడిపిదేనని గుర్తు చేశారు. హజ్ యాత్రకు వెళ్లే ముస్లింల విడిది కోసం చంద్రబాబు కోట్లు వెచ్చించి హజ్‌హౌస్‌ను నిర్మిస్తే, మను గడ లేకపోవడం ఎవరి బాధ్యత అని ప్రశ్నిస్తూ, ఆ బాధ్యత స్థానిక ఎమ్మెల్యేదేనని నిలదీశారు. కేవలం ఈ ప్రభుత్వం ఆర్భాటాల ప్రభుత్వమని, రాష్ట్రానికి, ముస్లిం, మైనార్టీలకు ఊడగబెట్టింది ఏమీ లేదని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి ముస్లింలు బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చ రించారు. కడప మాజీ ఎమ్మెల్యే చాంద్‌బాషా మాట్లాడుతూ ప్రభుత్వ దుల్హన్ పథకం ద్వారా ముస్లిం యువతి పెళ్లికు రూ.50 వేలు అందిస్తే, జగన్ తాను అధికారంలోకి వస్తే రూ.లక్ష ఇస్తానని ఆ పథకానికి పలు నిబంధనలు పెట్టి నీరుగార్చారని విమర్శించారు. ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు చేసి వడ్డీ లేని రుణాలు మైనార్టీలకు ఇస్తానని చెప్పి, మైనార్టీలను మోసం చేశారన్నారు. చంద్రబాబు ముస్లింలకు ఎన్నో పథకాలు అమలు చేస్తే, రోడ్డుపై నిరసనలు చేశారని, జగన్ పాలనపై ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందన్నారు. ఈ ప్రభుత్వం ముస్లిం ద్రోహి అని అభివర్ణించారు. రాబోవు ఎన్నికల్లో ఈ ప్రభుత్వాన్ని ముస్లింలు గద్దె దింపి తీరాలన్నారు. టిడిపి జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి మాట్లాడుతూ టిడిపి హ యాంలో ప్రవేశపెట్టిన ముస్లిం సంక్షేమ పథకాలను ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. రూ.కోట్ల ముస్లిం సంక్షేమ నిధులు జగన్ సొంత కార్యక్ర మాలకు వాడుకున్నారని ఆరోపించారు. వైసిపి పాలనలో ముస్లిం మైనార్టీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, తిరిగి టిడిపి అధికారంలోకి వస్తేనే న్యాయం జరుగు తుందని చెప్పారు. జనసేన జిల్లా ఇన్‌ఛార్జ్ సుందర శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపి, జనసేన కలిశాయన్నారు. ముస్లిం, మైనార్టీల ఓట్లను గంప గుత్తగా ప్రభుత్వం వాడుకొని, మోసం చేసిందన్నారు. జగన్ గద్దె దింపితేనే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. సదస్సులో మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ముస్తఫా మౌలానా, రాయచోటి గాజుల ఖాదర్బాషా, ముక్తియార్, టిడిపి మైనార్టీ సెల్ రాయచోటి జిల్లా అధ్యక్షులు ఖాదర్ బాషా, ఉమ్మడి జిల్లాలోని ముస్లిం, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఫరూక్

తహశీల్దార్‌ను సస్పెండ్ చేయాలి : సిపిఎం

సాగు భూమిలో కంపచెట్లు తొలగిస్తున్న సిపిఎం నాయకులు, ప్రజలు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

రికార్డులు తారుమారు చేసి భూకబ్జాదారులకు బాసటగా నిలుస్తున్న బి.కొత్తకోట తహశీల్దార్ రఫిక్ అహ్మద్‌ను సస్పెండ్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని గోళ్లపల్లి రెవెన్యూ గ్రామం సర్వే నెంబరు 427-బి-2బిలో ఉన్న 2.27 ఎకరాల భూమిలో సిపిఎం ఆధ్వర్యంలో చెట్లు కొట్టి సాగుకు ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 28 మంది భాగస్తులు ఉన్న సర్వే నెంబరు 427బి2బిలో దొంగ 1బి సృష్టించి పేదల మధ్య విభేదాలు సృష్టించిన రెవెన్యూ అధికారుల వైఖరిని ఖండించారు.భూ సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులే సమస్యలకు కారణమయితే సామాన్యులు పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.బాధితులకు అండగా సిపిఎం ఉంటుందని అందులో భాగంగానే భూపోరాటం చేస్తున్నట్లు వివరించారు. గొల్లపల్లి రెవెన్యూ గ్రామంలో 1273 ఖాతా నెంబరు సురేంద్ర అనే అతనికి ఉన్నప్పటికీ అదే ఖాతా నెంబరుతో తప్పుడు పద్ధతుల్లో 1బిని పెద్ద కోనప్ప పేరుతో సృష్టించిన తహశీల్దార్‌ను సస్పెండ్ చేసేవరకు పోరాటం చేస్తామని, అవసరం అయితే న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులతో చర్చించి రికార్డులు పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో గంగాధర్, వీరప్ప, శంకర, శ్రీనివాసులు, మల్లికార్జున రెడ్డెప్ప, నరేష్, గంగాదేవి, లక్ష్మిదేవి, సరస్వతి, సుజాత పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

వైసిపి శ్రేణులు ఎన్నికలకు సిద్ధం కావాలి : 'చింతల'

ప్రజాశక్తి-పీలేరు

2024 సార్వత్రిక ఎన్నికలకు వైసిపి శ్రేణులు సిద్ధం కావాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో వైసిపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తకూ ఉందన్నారు. పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో పీలేరులో అర్హులైన పేద, మధ్యతరగతి ప్రజలకు సుమారు 12000 ఇళ్లు కేటాయించిన ఘనత ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు అన్నది పీలేరు ప్రజల చిరకాల వాంఛ అని, దాన్ని నెరవేర్చిన ఘనత ప్రభుత్వానిదేనన్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో ఎన్నికల నిబంధనలు అమల్లోకి వచ్చే అవకాశం ఉందని, ఏప్రిల్ చివర్లోఎన్నికలు జరగవచ్చని, మే నెలలో కౌంటింగ్ ఉంటుందన్నారు. నియోజకవర్గంలో పార్టీ గెలుపుకు ప్రతి ఓటు కీలకమైందని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులను డిశంబర్ 15 లోగా పూర్తి చేసుకోవాలని తెలియజేశారు. పీలేరు నియోజకవర్గం నుంచి వైసిపి 2014, 2019లో విజయం సాధించిందన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఏడాది పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పర్యటించామన్నారు. పార్టీల కతీతంగా పథకాలు అందించిన తమకు ప్రజల నుంచి మద్దతు ఉందని తెలిపారు. 2024 ఎన్నికల్లోనూ విజయం సాధించడం, జగన్ సిఎం కావడం తథ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జి.వి.రాకేష్ రెడ్డి, ఎంపిపి సతీష్‌రెడ్డి, జడ్‌పిటిసి ఎ.టి.రత్నశేఖరరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ దండు జగన్మోహన్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ యల్లయ్య, సర్పంచ్ జీనత్‌షీ, నాయకులు హబీబ్ బాషా, హుమయూన్, మహితా అనంద్, నాగరాజమ్మ, ఎన్.వి.చలపతి, నారే వెంకటరమణారెడ్డి, అమరనాథరెడ్డి, భవనం వెంకటరమణారెడ్డి, పెద్దోడు పాల్గొన్నారు.

'జీవన్ ఉత్సవ్' కొత్త పాలసీ ప్రారంభం

ప్రజాశక్తి-కడప అర్బన్

ప్రజలు ఎలాంటి లాభాలున్న పాలసీ కోరుకుంటారో, అలాంటి పాలసీ ఎల్‌ఐసి బుధవారం జీవన్ ఉత్సవ్ పేరుతో విడుదల చేసిందని సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.గిరిధర్ అన్నారు. కడప డివిజనల్ ఆఫీస్ ఆవరణలో 'జీవన్ ఉత్సవ్ పాలసీ' వేడుకలను జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం ఐదేళ్లపాటు అంటే తక్కువ కాలం ప్రీమియం చెల్లించే వెసులబాటు ఉందని, 90 రోజుల పసితనం నుంచి 65 సంవత్సరాల వయసు వరకు ఈ పాలసీ ఇస్తామన్నారు. 18 సంవత్సరాలు వయసు దాటాక ఆదాయ ప్రయోజనం పొందవచ్చన్నారు. ఈ పాలసీ కింద లోన్, విత్ డ్రావల్ సదుపాయాలు ఉన్నాయని అన్నారు. ప్రీమియం చెల్లింపు కాలంలో ప్రతి ఏటా బీమా మొత్తానికి అదనంగా వెయ్యికి రూ.40 చొప్పున గ్యారెంటీడ్ అడిషన్ పాలసీలో కలుస్తుందన్నారు. కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ శ్యాంసుందర్రావు, మేనేజర్ సేల్స్ శ్రీనివాస్, ఇతర డివిజనల్ మేనేజర్లు సత్య శ్రీనివాస్, సత్య ప్రసాద్, ఆనందరావు పాల్గొన్నారు.

పాలసీ ప్రారంభ వేడుకల్లో ఎల్‌ఐసి ఎస్‌డిఎం గిరిధర్

ప్రజలకు ఇబ్బంది లేకుండా నిర్మాణం చేపట్టాలి

ప్రజాశక్తి-మదనపల్లె

నేషనల్ హైవే నిర్మిస్తున్న మదనపల్లె పట్టణంలోని బైపాస్ రోడ్డు నిర్మాణం ప్రజలకు ఇబ్బంది లేకుండా చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు. బుధవారం స్థానిక చౌడేశ్వరి కల్యాణ మండపం వెనుక గల బైపాస్ రోడ్డును ఆయన ప్రజల ఆహ్వానం మేరకు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేనేత నగర్, మంజునాథ కాలనీ, వాల్మీకి నగర్, గురుకుల పాఠశాలకు, కాలనీ వాసులకు ఇబ్బందిగా రోడ్డు వేయడం జరుగుతున్నదని స్థానిక ప్రజల విన్నపం మేరకు పరిశీలించడం జరిగిందని అక్కడికి విచ్చేసి కాలనీ వాసులకు అసౌకరంగా వేస్తున్న రోడ్డుని వెంటనే ప్రజలకు అనుగుణంగా వేయాల్సిందిగా ఆర్అండ్‌బి శాఖ వారితో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించవలసిందిగా కోరానున్నారు.

భారీ స్కోరు దిశగా నార్త్ జోన్ జట్టు

ప్రజాశక్తి-కడప

జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎసిఎ అండర్-23 మెన్ మల్టీ డే ఇంటర్ జోనల్ క్రికెట్ టోర్నీలో భాగంగా బుధవారం కెఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో నార్త్ జోన్, సెంట్రల్ జోన్ జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన నార్త్ జోన్ జట్టు హర్షవర్ధన్ (120 పరుగులు), రాహుల్ (101 పరుగులు) చేయడంతో భారీ స్కోరు దిశగా పయనిస్తోంది. మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 90 ఓవర్లలో 3 వికెట్లు నష్టానికి 379 పరుగులు చేసింది. సెంట్రల్ జోన్ జట్టులోని పి.నవీన్ రెండు వికెట్లు తీసుకున్నాడు.

రెస్ట్ ఆఫ్ జూన్ జట్టు 358/9

కెఒఆర్ఎం క్రికెట్ మైదానంలో జరిగిన వేరొక మ్యాచ్‌లో దత్తారెడ్డి సెంచరీ చేయడంతో రెస్ట్ ఆఫ్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 89.3 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 358 పరుగులు చేసింది. సౌత్ జోన్ జట్టులోని మల్లికార్జున 3,సంతోష్ కుమార్ 3, అఖిల్ సలుంకే 2 వికెట్లు తీసుకున్నారు.

ఉపకార వేతనాలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్ యువరాజ్

ఉపకార వేతనాలకు 'మిట్స్' విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-మదనపల్లి

మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ కళాశాల (మిట్స్)లో ఎంసిఎ, ఎంబిఎ చదువుతున్న విద్యార్థులకు జాతీయ స్థాయి ఉపకారవేతనాలను యుజిసి సింగల్ గర్ల్ చైల్డ్ ఇందిరా గాంధీ స్కాలర్షిప్ లభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఎంబిఎ చివరి సంవత్సరం చదువుతున్న గొండుపల్లి పల్లవికు రూ.78 వేలు, ఎంసిఎ చివరి సంవత్సరం చదువుతున్న పల్లె చంద్రావతికు రూ.36,200 స్కాలర్ షిప్ పొందినట్లు పేర్కొన్నారు. ఇలాంటి ఉపకారవేతనాలు మరెన్నో అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఉపకారవేతనాలు అందుకున్న విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్, స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ షైక్ మౌలాలి, అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

విద్యతో పాటు ఉపాధి కల్పనే లక్ష్యం

ప్రజాశక్తి-పీలేరు

విద్యార్థులకు చక్కటి విద్యతోపాటు ఉపాధి కల్పనే లక్ష్యమని ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి తెలిపారు. బుధవారం పీలేరు సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో హెటరో ఫార్మా కంపెనీ, నాయక్ ఆగ్రోస్ కంపెనీలు పాల్గొన్నాయి. సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యుత్‌తో పాటు చక్కని ఉపాధి అవకాశాలను కూడా విద్యార్థులకు చేరువ చేస్తూందని ఇలాంటి అవకాశాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులు డిగ్రీ మూడు సంవత్సరాలలో సమర్థవంతమైన ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. తద్వారా అత్యుత్తమ కంపెనీలలో మంచి వేతనాలతో ఉద్యోగాలను పొందవచ్చని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థి దశలోనే విద్యార్థులు ఉద్యోగ అవకాశాల కోసం కష్టపడి చదవాలని సూచించారు. ఈ జాబ్ మేళాలో కళాశాలకు చెందిన 11 మంది విద్యార్థులు కంపెనీలకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శివరామిరెడ్డి, జవహర్ నాలెడ్జ్ సెంటర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ రజని, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి

కార్మిక రంగానికి 'నండూరి' సేవలు ఎనలేనవి : సిఐటియు

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కార్మిక రంగంలో సిఐటియు వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగాను రైతాంగ నాయకుడిగా కార్మిక కర్షకుల సమస్యలపై నండూరి ప్రసాద్‌రావు కృషి ఎనలేనదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆయన 22వ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడుతూ జాతీయోద్యమ కాలంలో బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకమైన అనేక పోరాటాల్లో భాగస్వామిగా మొదలుకొని స్వాతంత్ర్యానంతరం ఆంధ్రాలో కమ్యూనిస్టులపై నివేదిక కాలంలో కూడా మారువేషంతో తిరుగుతూ కార్మిక కర్షక సంఘాలు ఏర్పాటు చేస్తూ ప్రజానీకాన్ని జాగృతం చేశారన్నారు. చట్టసభల్లో ప్రజానీకం తరుపున తన వాణి వాడీవేడిగా వినిపించేవారనితెలిపారు. టిటిడిలో మూడువేల మంది కార్మికులను పర్మినెంట్ చేసిన ఉద్యమంలో నండూరి కృషి అమోఘమైన తెలిపారు. సమసమాజ స్థపనకు కార్మికవర్గ రాజ్య స్థాపనకు నిత్యం పోరాటంచేశారని గతితార్కిక భౌతికవాదం చారిత్రక భౌతికవాదం శాస్త్రీయ ఆలోచన వంటిపుస్తకాలు రాశారని వివరించారు. సిఐటియు అభివృద్ధికి పరితపించిన నండూరి ప్రసాదరావు ఆశయసాధనకై పోరాడడమే ఆయనకు నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు భాగ్యలక్ష్మి, శేఖర్ నాయక్, ఇందిర, సుహాసిని ప్రసన్న, ఆశా నాయకులు ముంతాజ్ పాల్గొన్నారు.

నండూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిఐటియు నాయకులు

చలో ఢిల్లీని జయప్రదం చేయండి : వ్య.కా.స

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

భారత రాజ్యాంగం కల్పించిన దళిత హక్కుల పరిరక్షణ కోసం, సామాజిక న్యాయం కోసం, దళిత సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 4న చలో ఢిల్లీలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పందికాళ్ళ మణి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్వేలి రవికుమార్, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ ఓబిలి పెంచలయ్య పిలుపునిచ్చారు. బుధవారం రాజంపేట ఆర్అండ్‌బి బంగ్లా వద్ద చలో ఢిల్లీకి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక హక్కులు, ఆర్థిక, భూమి, దళిత సమస్యలు తదితర 21 డిమాండ్ల పరిష్కారం కోసం భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు కోటి సంతకాలతో కూడిన విజ్ఞాపన పత్రం ఇస్తామని పేర్కొన్నారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినా నేటికీ దళితులపై దాడులు, అత్యాచారాలు, మానభంగాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మణిపూర్‌లో మనువాదుల చేతుల్లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేయటం యావత్ భారతదేశానికి తలదించుకునేలా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత హక్కులను పాలక పక్షాలు హరించి వేస్తున్నాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయకుండా దళితులకు ద్రోహం చేస్తున్నాయని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకంలో ప్రతి ఒక్కరికి 200 రోజులు పని దినాలు కల్పించి కనీస వేతనం రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం, దళిత సమస్యల పరిష్కారం కోసం వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ ఆధ్వర్యంలో చలో ఢిల్లీకి పిలుపునిచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో కార్యకర్తలు కొత్తనాని, జిలకర సిద్దేశ్వర, మల్లికార్జున, మల్లారపు చిన్న, లక్ష్మయ్య, సాదక్ భాష ,దుర్గయ్య, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి వెంకట్రామయ్య

మెరుగైన వైద్య సేవలు అందించాలి

- వైద్యాధికారి వెంకట్రారామయ్య

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులకు వైద్య అధికారి వెంకట్రామయ్య ప్రజలకు వైద్య సేవలు సకాలంలో అందించాలని హెచ్చరించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉండి సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రజల మన్నలను పొందుదామని తెలిపారు. బుధవారం ఆస్పత్రిలో అభివృద్ధి కమిటీ సిబ్బందితో సాధారణ సమావేశం నిర్వహించారు. ఆస్పత్రి అభివృద్ధి, సిబ్బంది రోగుల సమస్యలపై చర్చించారు. సమస్యలపై ఉన్నత అధికారులు దృష్టికి తీసుకపోయి పరిష్కరించుకుందామని చెప్పారు. కార్యక్రమంలో మెడికల్ షాప్ నారాయణరెడ్డి, రామ్మూర్తి, వైద్యులు పాల్గొన్నారు.

భూమిపూజలో పాల్గొన్న ముక్కా సాయివికాస్‌రెడ్డి

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

మండలం పరిధిలోని ఉల్లగడపొడు పంచాయతి వైఎస్ఆర్‌నగర్‌లో నూతనంగా నిర్మిస్తున రామాలయం భూమిపూజ కార్యక్రమానికి ముక్కా రుపానందరెడ్డి ఫౌండేషన్ అధినేత తనయుడు ముక్కా సాయివికాస్‌రెడ్డి పాల్గొన్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఓబుల్‌రెడ్డి, బాబురెడ్డి, బల్లు సుబ్బయ్య, సర్పంచ్ ఆరవశ్రీధర్, సాలవ రమణరాజు. పెంచలయ్య , వెంకటేష్ పాల్గొన్నారు.

యల్లటూరు శ్రీనివాసరాజును సన్మానిస్తున్న ఆలయ కమిటి సభ్యులు

అన్నదానం గొప్పది : 'యల్లటూరు'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

అన్ని దానాల్లో కన్నా అన్నదానం గొప్పదని నియోజకవర్గ జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు పేర్కొన్నారు. సాయి నగర్‌లో వెలసి ఉన్న శ్రీసాయి సద్గురు ఆలయ 24వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు శ్రీనివాసరాజు విశేష అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకలిగా ఉన్నవారికి పట్టెడన్నం పెట్టడంలో ఆత్మసంతృప్తి ఉంటుందని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, శివరాజు, ధనుంజయ, నరసారెడ్డి, సుబ్బరాజు, కృష్ణమూర్తి, ఎం.కె రాజు లు శ్రీనివాస రాజును పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి యల ్లటూరు శివరామరాజు, కడిమెల శ్రీనివాసరాజు, మౌల, పత్తి నారాయణలు జనసేన నాయకులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

రామాపురం : శ్రీ వాసవి ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ యజమాని సూరు నరేంద్రకుమార్‌శెట్టి ఆయన కుమార్తె సూరు రిషిత జన్మదినం సందర్భంగా ప్రేమాలయం ఆశ్రమంలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు కోశాధికారి లయన్ హరీష్ చంద్ర తెలిపారు. నరేంద్ర కుమార్‌శెట్టి మాట్లాడుతూ నా పుట్టినరోజు, నా కుమార్తె పుట్టినరోజు సందర్భంగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రేమాలయ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అనిల్ కుమార్, తిరుమల శెట్టి, సుప్రియ శెట్టి. చవ్వాకుల మదన్ మోహన్, సుప్రజా శెట్టి. ఆశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా తనిఖీ

ప్రజాశక్తి - తంబళ్లపల్లి : భారత ఎన్నికల సంఘం వారి ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ 2024 లో భాగంగా డిసెంబర్ 2 ,3 తేదీల్లో మండలంలోని ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు జాబితా అందుబాటులో ఉంటుందని తహాశీల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. బిఎలఒల వద్ద నూతన ఓటర్ల జాబితా అందుబాటులో ఉంటుందని, ఓటరు వారి పేర్లు, చిరునామా సరి చేసుకోవాలని సూచించారు. 18, 19 సంవత్సరాల వయసు కలిగిన యువత జాబితాలో తమ పేర్లను తప్పకుండా నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వజ్రాయుధం లాంటిది అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వైసిపి ప్రభుత్వంలో బిసిలకు రక్షణ కరువు

ప్రజాశక్తి-కడప అర్బన్

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బిసిలకు రక్షణ లేకుండా పోతోందని టిడిపి బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్ అన్నారు. బుధవారం టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనం తపురం జిల్లా ఎల్లనూరు మండలంలో కురబ సామాజిక వర్గానికి సం బంధించిన టిడిపి సానుభూతి వరుడు నాగార్జున అనే వ్యక్తిని వైసిపి గుండాలు అతి కిరాతకంగా హత్య చేసి చంపడం దుర్మార్గమైన చర్యన్నారు. ప్రభుత్వం చేపట్టిన భూముల రీ-సర్వేలో భాగంగా రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించిన వైసిపి కార్యకర్త అనుభవంలోని స్థలం నాగార్జున కుటుంబ సభ్యులదిగా తేలినదని చెప్పారు. వారి భూమి వద్దకు వెళ్లిన సందర్భంలో ఉద్దేశపూర్వకంగా వాళ్ళని చంపాలని కుట్ర చేసిన వైసిపి గుండాలు కాపు కాచి నాగార్జున మీద అతని కుటుంబ సభ్యుల మీద వేటకొడవల్లతో తీవ్రంగా దాడి చేశారని పేర్కొన్నారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE::NANDALUR

I.A.No. 259/2023

O.S.No. 36/2023

Syed Ameerunnissa and Others

...Petitioner/Plaintiffs

Vs

2) Syed Khader Basha, S/o S.Easa Saheb, Aged 50 years, Muslim, Business, R/a. D.No.15/20, Thimmasamudram Village, Sundupalli Mandalam, Annamaiah District.

3) Syed Muntaz, W/o S.Khader Valli, aged 40 years, Muslim, House Wife, R/a D.No.1/12, Ungarala Nagar, Rly Kodur Town and Mandalam, YSR Kadapa District, now Annamaiah District.

...Respondent/Defendant No.2&3

NOTICE

పిటిషనర్లు మీ పైన భాగపరిష్కారముల గురించి దావా దాఖలు చేసి, మీకు నోటీసు I.A.No.259/23 పంపగా మీరు తీసుకొననందున మీరు 22-12-2023వ తేదీన ఉదయం 10.30గంటలకు పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న ఎడల తెలుపుకొనవలెను. లేనంతట పరోక్షముగా తీర్మానించబడును.

//By Court Order//

S.MASTHAN VALLI,
M.Com.,L.L.B.,
Advocate & Notary, KADAPA.

భూ హక్కుతో శాశ్వత ప్రయోజనం : 'కొరముట్ల'

ప్రజాశక్తి-పెనగలూరు

భూమి లేని నిరుపేదలకు భూహక్కు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం భూపట్టాలు పంపిణీ చేయడం జరిగిందని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని నలపరెడ్డిపల్లి గ్రామంలో 74 మంది లబ్ధిదారులకు 112 ఎకరాల భూ పట్టాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్, ఉన్నత చదువుల కోసం ఫీజు రీయంబర్స్ మెంట్, ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి ప్రజల మనస్సుల్లో శాశ్వతంగా నిలిచారని అన్నారు. ఆయన స్ఫూర్తితో ఆయన తనయుడు సీఎం జగన్ ప్రజల చెంతకే పాలనను అందించేందుకు సచివాలయ, వాలంటరీ వ్యవస్థలు తీసుకవచ్చి సంక్షేమ పాలన అందిస్తున్నారని అన్నారు. చరిత్రలో 30 లక్షల ఎకరాలకు పేదలకు భూములకు హక్కులను కల్పించిన ఘనత సిఎంకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చక్రపాణి, జడ్పిటిసి సుబ్బరాయుడు, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ శ్రీనివాసులురెడ్డి, వీరనారాయణరెడ్డి, మండల జెఎస్ఎస్ కన్వీనర్ వెంకటరెడ్డి,

మహిళకు భూపట్టాను అందిస్తున్న ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

తహాశీల్దార్ శ్రీధర్‌రావు, ఎంపిడిఒ వరప్రసాద్, స్థానిక నాయకులు సానారెడ్డి, నరసింహారెడ్డి, ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన అవసరం

పుల్లంపేట : మాట్లాడుతున్న తహాశీల్దార్ నరసింహకుమార్

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం విద్యార్థినిలకు ప్రిన్సిపల్ కెజి.రూత్‌మేరి, అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రూత్‌మేరీ, తహసిల్దార్ నరసింహాకుమార్ మాట్లాడుతూ బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని చెప్పారు. బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని తెలిపారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. బాల్యవివాహాల వల్ల అమ్మాయి, అబ్బాయి జీవితాలు నాశనం అవుతున్నాయని, సచివాలయాల పరిధిలోని మహిళా పోలీసులు, పంచాయతీ సెక్రటరీలు, ఏఎన్ఎంలు, ఐసిడిఎస్ సిబ్బంది బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి తల్లిదండ్రులకు పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకి వివాహం చేస్తే పెళ్లి కుమారునికి వారి తల్లిదండ్రులకు పెళ్లిలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. బాలికను వివాహం చేసుకొని తనతో సంసారం చేసిన భర్తకు ఫోక్స్ చట్టం కింద పది సంవత్సరాలు జైలుశిక్ష పడుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఇఒలు చక్రధర్ రాజు, నాగ తిరుమలరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు మణెమ్మ, ఎం.జయలక్ష్మి, వై.నిర్మలాదేవి, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసు పాల్గొన్నారు. **గాలివీడు :** బాల్య వివాహాలను అరికడదామని ఎంపిడిఒ శేఖర్‌నాయక్ పేర్కొన్నారు. శ్రీశక్తి భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. తల్లిదండ్రులు 18 ఏళ్ళలోపు బాలికలు వివాహం చేయకూడదని అలా చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. మహిళలు చైతనవంతులు కావాలని పేర్కొన్నారు. జనాభాలో చూస్తే మహిళలు కంటే పురుషుల సంఖ్య అధికంగా ఉన్నదని లింగ నిష్పత్తిని కూడా పెంచాల్సిన బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిడిపిఒ పద్మావతి, డాక్టర్ మాధవి, ఎపిఎం రెడ్డయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

గాలివీడు : అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న ఎంపిడిఒ

'సిఎం జగన్ పాలన దేశానికే ఆదర్శం'

సంక్షేమపథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-రామసముద్రం

జగనన్న పాలన దేశానికే ఆదర్శమని వైసిపి మండల నాయకులు పేర్కొన్నారు. మండలంలోని కుదురుచీమనపల్లి పంచాయతీ కేంద్రంలో వైస్ ఎంపిపి రమణారెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపిపి కుసుమకుమారి, జడ్పిటిసి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జగనన్న పాలనలో సంక్షేమ పథకాలు అమలు చేయటంలో సిఎం జగన్ ప్రవేశపెట్టిన సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ సహకారంతో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు వంద శాతం అందుతున్నాయని అన్నారు. కుదురుచీమనపల్లి గ్రామ పంచాయతీకి నాలుగున్నర సంవత్సరాల కాలంలో దాదాపు ఆరు కోట్లు రూపాయలు సంక్షేమ పథకాలు రూపంలో అందాయని అన్నారు. కోటి రూపాయల పైనే గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి ఖర్చు చేశామని, దాదాపు 50 సంవత్సరాల కాలంలో ఇంత అభివృద్ధి జరగలేదన్నారు. అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మన జగనన్నను తిరిగి మనమంతా ముఖ్యమంత్రిని చేసు కోవాలి, లేదంటే ఈ అభివృద్ధి సంక్షేమ పథకాలు కుంటుపడతాయని అన్నారు. అనంతరం సంక్షేమ పథకాలు ద్వారా పంచాయ తీలోని ప్రజలకు వారి ఖాతాల్లో జమ చేసిన బోర్డును, వైసిపి పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ కేశవ రెడ్డి, ఇఒఆర్‌డి సుధాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, ఎస్‌సి సెల్ క్రిష్ణప్ప, కేశవ పాల్గొన్నారు. **తంబళ్లపల్లె:** రాష్ట్రంలో ప్రజలకు అన్ని విధాల మేలు జరగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించు కోవాలని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి కోరారు. రేణుమాకులపల్లెలో గ్రామ సచివాలయంలో వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని సర్పంచ్ మహమ్మద్‌అలీ, ఎంపిటిసి సభ్యులు మహేష్ ఆధ్వర్యంలో జరిగింది. పార్టీ పతాకాన్ని, డిజిటల్ బోర్డుని,డిజిటల్ బోర్డును నాయకులు ఆవిష్కరించారు. స్థానిక ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశారన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలతో పాటు ప్రతిపల్లెకు రోడ్లో, మౌలిక వసతులు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అన్నారు. మరోమారు వైయస్ జగన్మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సురేంద్రనాథ్ , మండలాభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ చౌడేశ్వర్, వాటర్‌షెడ్ చైర్మన్ ప్రకాష్, రెడ్డప్పరెడ్డి, గంట్ల సురేంద్ర పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల పరిధిలోని వత్తలూరు గ్రామ సచివాలయంలో ఉప సర్పంచ్ మూరిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం పోస్టర్‌ను ప్రారంభించడం ప్రారంభించారు.వత్తలూరు గ్రామపంచాయతీకి 2019 సంవత్సరం నుండి 2023 వరకు జరిగిన డిపిటి ద్వారా రూ.21.18 కోట్లు, నాన్ డిబిటి ద్వారా రూ.2.94 కోట్లు జమ అయ్యాయని తెలిపారు.సంక్షేమ పథకాల అమలు విషయంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తీరు పట్ల ప్రజలు సిఎం జగన్మోహన్ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో నవీన్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఆర్ బి కే నవీన్, గాడి ఈశ్వర్ రెడ్డి వాలంటీర్లు పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా సామాజిక తనిఖీ

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో నిర్వహించే సామాజిక తనిఖీ తూతూ మంత్రంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ ప్రాంగణంలో బుధవారం ఎంపిడిఒ వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన ఏప్రిల్ 1, 2022 నుంచి మార్చి 3, 2023 వరకు 11 నెలల కాలానికి ఈ నెల 19వ తేదీ నుంచి 28వ తేదీ వరకు సామాజిక బృందాలు గ్రామస్థాయిలో ఉపాధి పనులు తనిఖీ చేసి నివేదిక సిద్ధం చేసి బహిరంగ సమావేశంలో చదివి వినిపించారు. 11 నెలల కాలానికి ఉపాధి వేతనాలు రూ.9.55 కోట్లు , సర్వ శిక్ష అభియాన్ ప్రహరీ రూ.2.19లక్షలు, పంచాయ తీరాజ్ సచివాలయ భవనాలు రూ.12.32 కోట్ల మెటీరియల్ ఖర్చును తనిఖీ చేసి ఓపెన్ ఫోరంలో తనిఖీ బృందం నివేదికలు చదివి వినిపించారు. సమావేశం ప్రారంభం కాగానే పీడీ మద్దిలేటి సమావేశానికి కూలీలు రాలేదని ఉపాధి సిబ్బందిపై మండిపడ్డారు. మండల వ్యాప్తంగా తనిఖీ బృందం వారు రూ.10,87,581లు దుర్వినియోగంగా గుర్తించారు, రూ.70,190 రూపాయలు రికవరీకి ఆదేశించారు. మండలంలోని నలుగురికి క్షేత్ర సహాయకులు వెయ్యి రూపాయలు చొప్పున రూ.4వేలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ

ఉపాధి కూలీలు లేకుండా నిర్వహిస్తున్న సామాజిక తనిఖీ సమావేశం

కరువు మండల నేపథ్యంలో జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 150 రోజులు పని దినాలు కల్పించాలని పీడీని కోరారు. కార్యక్రమంలో రాయచోటి క్లస్టర్ ఎపిడి రవికుమార్, ఎంపిడిఒ వెంకట్రామన్ రెడ్డి, జిల్లా విజిలెన్స్ అధికారి ప్రకాష్, శివప్రసాద్, ఎస్ఆర్‌పి, బాస్కర్, ఎపిఒ పెంచలయ్య పాల్గొన్నారు.

జెసికి వివరాలు తెలుపుతున్న సర్వేయర్లు

భూసర్వే వివరాలు ప్రతి రైతుకూ తెలపాలి : జెసి

ప్రజాశక్తి-ములకలచెరువు

గ్రామాల్లో నిర్వహించే భూసర్వే వివరాలు ప్రతి రైతులకు తెలపాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్‌అహ్మద్‌ఖాన్ తెలిపారు.బుధవారం మండలంలోని కాట్నగల్లు పంచాయతీ బూచిపల్లె వద్ద జరుగుతున్న సర్వే పనులను పరిశీలించారు. రైతులకు నోటీసులు అందజేశారా , గ్రామ సభనిర్వహించారా అంటూ రైతుల వద్ద ఆరాతీశారు. అనుభవపత్రాలు ఆంద జేసి సర్వే అధికారులకు సహకరించాలని రైతులను కోరారు. అనంతరం పులికల్లు పంచాయతీ జగడంవారిపల్లెలో ఉన్న గయ్యాళుభూమిని పరిశీలించి అధికారుల నుంచి వివరాలు సేకరించారు. కార్యక్రమంలో తహాశీల్దార్ విద్యాసాగర్, డిప్యూటి తహాశీల్దార్ ధనుంజేయులు, సర్వేయర్‌ను, రఫీక్ , ఆర్ఐ అనిషా, విఆర్ఒలు షంషాద్,సుస్మితలు పాల్గొన్నారు.

ఓటు నమోదు ప్రక్రియపై దృష్టి సారించండి

ప్రజాశక్తి-కలికిరి

ఓటర్ల నమోదు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని తహాశీల్దార్ జె.భాగ్యలత బిఎల్ఒలకు సూచించారు. తహాశీల్దార్ కార్యాలయంలో బుధవారం డిటి సయ్యద్‌అహ్మద్‌తో పాటు బిఎల్ఒలు, విఆర్ఒలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలికిరి మండలంలో 18 సంవత్సరాల పైబడిన వారిని ఓటర్లుగా నమోదు చేయించాలని తెలిపారు. మండల కేంద్రంలోని కళాశాలలో 18 సంవత్సరాల పైబడిన విద్యార్థులు అధికంగా ఉంటారని వారి వద్దకు వెళ్లి ఓటర్లను నమోదు చేయించాలని తెలిపారు. కలికిరి పట్టణంలో శ్రీనివాస డిగ్రీకళాశాల మరియు సీకాం డిగ్రీకళాశాలలో 18సంవత్సరాలు పైబడిన విద్యార్థులు ఉన్నందున వారిని కళాశాలల యాజమాన్యాల అనుమతితో ధృవీకరణ పత్రాలు సేకరించి ఓటర్లుగా నమోదు చేయాలని కోరారు. ఓటరు నమోదుకు వచ్చిన ఫారాలను పరిశీలించి విచారించి ధృవీకరించాలని తెలిపారు. కార్యక్రమంలో బిఎల్ఒలు, విఆర్ఒలు పాల్గొన్నారు.

విద్యార్థులో మాట్లాడుతున్న ఎంపిపి శ్రీదేవి రవికుమార్

నీటిని వృథా చేయకండి : ఎంపిపి

ప్రజాశక్తి-కలకడ

నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడాలని ఎంపిపి శ్రీదేవి రవికుమార్ పేర్కొన్నారు. బుధవారం మండలం లోని స్థానిక కస్తూర్భాగాంధీ బాలికలగురుకుల పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. మంచి ఫలితాలు సాధించినప్పుడే పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రతిష్ట వస్తాయని చెప్పారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థుల మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ పాఠశాలలో నీటి సమస్యను గుర్తించి ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకవెళ్లి బోరుకు మోటారు, స్టాటరు ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. పాఠశాల ప్రహరీ తక్కువ ఎత్తులో ఉందని ఎత్తుపెంచేదుకు అధికారులతో చర్చిస్తానని చెప్పారు. పాఠశాల ఆవరణములో పండ్ల, పూల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పరమేశ్వరరెడ్డి మండల విద్యాశాఖ అధికారులు మునీంద్రనాయక్, రామచంద్రరెడ్డి ,ప్రిన్సిపల్ అనిత, ఉపసర్పంచ్ అక్రమబాషా, వైసిపి షావత్ అలీఖాన్, పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఎయిడ్స్ నిర్మూలనకు కృషి చేద్దాం

ప్రజాశక్తి-కలికిరి

చేయిచేయి కలిపి ఎయిడ్స్‌వ్యాధి నిర్మూలనకు కృషి చేద్దామని మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆంజలిదేవి పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ వారోత్సవాల భాగంగా బుధవారం ఆర్ఆర్ఎస్ సంస్థ, ఎపిఎస్ఎసిఎస్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ వారి సహకారంతో హెచ్ఐవి, ఎయిడ్స్, టిబి వ్యాధులపై ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థులతో పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధికి మందులేదని నివారణ ఒక్కటే మార్గమని అన్నారు. జీవిత భాగస్వామితోనే లైంగిక సంబధాలు కలిగి ఉండాలని సూచించారు. ఎయిడ్స్ వ్యాధి గ్రస్తుని రక్తమార్పిడి, సిరంజిల వల్ల ఎయిడ్స్ వ్యాధి వచ్చే ప్రమాదముందన్నారు. హెచ్ఐవి బాధితుల పట్ల వివక్షను చూపకుండా ఆదరించాలని తెలిపారు.కేన్సర్ స్క్రీనింగ్, వ్యక్తిగత పరిశుభ్రత, సోషియల్ మీడియాల ప్రభావం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, ఆర్ఆర్ఎస్ సంస్థ సిబ్బంది, ఎంఇఇ పల్లవి, ఎఎన్ఎం శ్వేత, గిరిజ, వెంకటేశ్వరి, వైష్ణవి పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోండి

ప్రజాశక్తి-రామాపురం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ హైదర్‌వలి పర్కొన్నారు. వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఎంపిడిఒ ఆధ్వర్యంలో మండలంలోని బండపల్లి, కుమ్మరపల్లి గ్రామంలో సమావేశం నిర్వహించారు. ప్రభాకర్ ఇండియన్ డిస్ట్రిబ్యూటర్ మండల ఉపాధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డిలతో కలిసి హెల్త్‌కార్డులు, ఉజ్వల పథకం కింద మంజూరు వంట గ్యాస్‌ను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే అతి పెద్ద ఇన్సూరెన్స్ పథకం పిఎంజెఎఐ అని ఈ ఇన్సూరెన్స్ వల్ల ప్రతీ కుటుంబానికి రూ.5లక్షలు బీమా వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య శిబిరము నిర్వహించి రోగులకు చికిత్స చేసి మందులు పంపిణీ చేశారు. టిబి ముక్త్ భారత్‌లో క్షయ రోగులకు పరీక్షలు, మందులు పూర్తిగా ఉచితంగా పంపిణీ చేశారు. చికిత్స కాలంలో మంచి పౌష్టికాహారం నిమిత్తం రోగికి రూ.500 వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. దాతల సహకారముతో టిబి రోగుల ను దత్తత తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ యార్డ్ చైర్మన్ ముక్కోటి బసిరెడ్డి, సర్పంచులు భారతమ్మ, రవిశంకర్ రెడి, వైద్యాధికారి వినోద్‌కుమార్, ఇఒపిఆర్‌డి ఉషారాణి, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు. **రామసముద్రం:** మండలంలోని రామసముద్రం ఆర్.నడింపల్లి పంచాయతిలలో మండల అభివృద్ధి అధికారి నారాయణస్వామి అధ్యక్షతన వీక్షత్ భారత్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ కేంద్ర పథకాలు ద్వారా లబ్ధి చేకూరని వారికి ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అయుష్మాన్ భారత కార్డులు అందిస్తోందని అన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డులు వలన ఆరోగ్యశ్రీ ద్వారా రూ.5 లక్షల వరకు కార్పొరేట్ ఆసుపత్రిలలో ఉచితంగా వైద్యం పొందవచ్చునని తెలిపారు. ఆరోగ్యశ్రీకార్డు పొందిన వ్యక్తులు బెంగళూరు, చెన్నై , ఢిల్లీ ప్రాంతాల్లో కూడా ఆయుష్మాన్ భారత్ ద్వారా వైద్య సదుపాయం పొందవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కృష్ణ మూర్తి, మెడికల్ ఆఫీసర్ నూరుల్లా, ఎపిఒ గౌరీశంకర్ , ఆర్బిఐ కోఆర్డినేటర్ శ్రీనివాస్ నాయక్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ చంద్రకాంత, సర్పంచ్ కవిత నరసింహులు పాల్గొన్నారు.

రేపు ములకలచెరువు మండల సమావేశం

ప్రజాశక్తి-ములకలచెరువు

ములకలచెరువు మండల సర్వసభ సమావేశం డిసెంబర్ 1న నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ అశ్విని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల సమావేశం ఎంపిపి అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని ఎంపిటిసిలు, సర్పంచ్‌లు సమావేశంకు హాజరుకావాలని కోరారు. మండలంలోని అధికారులు ఆయా అభివృద్ధి పనుల ప్రగతి నివేదికతో ఈ సమావేశానికి హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు.

కిడ్నీ బాధితుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలం బాలిరెడ్డిగారిపల్లి పంచాయతీ దిగువపల్లి దళితవాడకు చెందిన ముక్కోళ్ల సుధాకర్ గత కొద్ది రోజులుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో చికిత్స చేయించుకుంటున్నాడు. పేదవాడైన సుధాకర్ ఆరోగ్య దుస్థితిని స్థానిక నాయకులు పారిశ్రామికవేత్త దాసరిపల్లి జయచంద్రరెడ్డి దృష్టికి తీసుకు వెళ్ల డంతో ఆయన స్పందించి బుధవారం బాధితుడి ఇంటిదగ్గర వెళ్లి పరామ ర్శించి రూ.50 వేలు ఆర్థికసాయం చేశారు. సత్వరమే కోలుకోవాలని ఆకాం క్షించారు. కార్యక్రమంలో తరుగుశివారెడ్డి, ఎంపిటిసి అప్పిరెడ్డి, యుగం ధర్‌రెడ్డి, ఆంజనేయ రెడ్డి, మంత్రి గిరిధర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

బాధితుడికి స్థానిక నాయకులతో కలిసి నగదును అందిస్తున్న జయచంద్రారెడ్డి